క్లుప్తంగా

అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

మక్తల్: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియంలో వివిధ సబ్జెక్టుల బోధనకు అధ్యాపక పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఆర్‌సీఓ వెంకట్‌రెడ్డి, మక్తల్ బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రాములు తెలిపారు. ఇంగ్లిష్, గణితం, సామాన్యశాస్త్రం, భౌతిక శాస్త్రం, సాంఘిక, కెమిస్ట్రీ, బోటని, జువాలజీ, ఎకనామిక్స్ బోధనకు పీజీ, బీఈడీ అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. జూలై 3వ తేదీలోపు చేసుకోవాలని తెలిపారు. డెమో క్లాసులు 5వ తేదీ నుంచి ఉంటాయని, ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 7గంటల వరకు ఉంటుందని పేర్కొన్నారు.

కేసీఆర్‌ను ఎదుర్కొనే సత్తా కాంగ్రెస్‌కు లేదు

మరికల్: అధికారంలోకి వస్తామని కలలు కంటున్న కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఎదుర్కొనే సత్తా లేదని బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షుడు చంద్రశేఖర్ అన్నారు. గురువారం వారు విలేకర్లతో మాట్లాడుతూ 60 ఏళ్ల పాటు అధికారంలో ఉండి ప్రజలకు ఏమి చేశారని కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. కాంగ్రెస్‌ను రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. అప్పంపల్లి అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

యువకుడికి సన్మానం



ఊట్కూరు: ఊట్కూరు పెద్దచెరువులో రెండ్రోజుల క్రితం చేపల వేటకు వెళ్లి వలలో చిక్కుకొని నీట మునిగిన చాకలి బాలప్ప అనే మత్స్యకారుని ప్రాణాలు కాపాడిన ముగ్దుంపూర్ గ్రామానికి చెందిన శ్రీకాంత్ అనే యువకుడిని గురువారం ఎస్పీ వెంకటేశ్వర్లు తన కార్యాలయానికి పిలిపించి అభినందించారు. శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ రమేష్, పెద్దజట్రం ఎంపీటీసీ కిరణ్‌కుమార్, రమేష్, అనిల్, రాజశేఖర్ పాల్గొన్నారు.

విద్యార్థికి సన్మానం

మక్తల్: గొల్లపల్లి విద్యార్థి శివలీల నీట్‌లో 503 మార్కులు సాధించడంతో సర్పంచ్ పెద్దలక్ష్మి, ఎంపీటీసీ బాల్‌రాంరెడ్డి గురువారం శాలువతో సన్మానించారు. విద్యార్థి తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామస్తులు అశోక్, అంజి, మోహన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పతకాల అందజేత



మద్దూరు: ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎకానమిక్స్‌లో 100కు 99 మార్కులు సాధించిన విద్యార్థులకు ఉమ్మడి పాలమూరు జిల్లా ఎకానమిక్స్ అసోసియేషన్ సభ్యులు గురువారం మహబూబ్‌నగర్‌లోని డీఐఓ కార్యాలయం ఆవరణలో మెడల్స్, ప్రశంసా పత్రం అందజేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ మద్దిలేటి తెలిపారు. మద్దూరు జూనియర్ కళాశాల నుంచి రుక్మిణి, రేణుక, అనుష్క, మల్లేష్‌లకు డీఐఓ వెంకటేశ్వర్లు వీటిని ప్రదానం చేసినట్లు వివరించారు.

ఏకలవ్య జయంతి

ఊట్కూరు: మండల కేంద్రంలో గురువారం ఏకలవ్య జయంతి ఘనంగా నిర్వహించారు. ఏకలవ్య చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి, నాయకులు కృష్ణయ్యగౌడ్, నర్సింహరాజు, అశోక్, నారాయణ, నాగేష్ పాల్గొన్నారు.

పోలీసులకు ఫిర్యాదు

ధన్వాడ: గున్ముక్ల గ్రామంలో గురువారం క్రైస్తవ మత ప్రచారకులను గ్రామస్తులు అడ్డుకున్నారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ గ్రామంలో మత ప్రచారాలను అడ్డుకోవాలని అందులో పేర్కొన్నారు.

వివాహిత అదృశ్యంపై కేసు నమోదు

ధన్వాడ: మండలంలోని మంత్రోనిపల్లి గ్రామానికి చెందిన మహిళ మిసింగ్‌పై పోలీసులకు కేసు నమోదు చేశారు. గ్రామనికి చెందిన గోపాల్ మూడో కుమార్తె శ్రీలత(25)ను గూరకొండకు చెందిన శ్రీనివాస్‌కు ఇచ్చి ఐదేళ్ల క్రితం వివాహం చేశారు. వీరు హైదరాబాద్‌లో ఉంటున్నారు. వీరికి ఒక సంవత్సరం పాప ఉంది. కాగా శ్రీలత మంత్రోనిపల్లి గ్రామానికి 15 రోజుల క్రితం భర్త శ్రీనివాస్‌కు కుటుంబీకులకు చెప్పకుండా వచ్చింది. తనను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఫిర్యాదు చేసి మంత్రోనిపల్లికి వచ్చిందని అక్కడి నుంచి నారాయణపేటకు వెళ్తాను అని చెప్పి, పాపతో పాటు వెళ్లిపోయి తిరిగిరాలేదని తండ్రి గోపాల్ పేర్కొన్నారు. ఆచూకీ లభించకపోవడంతో బుధవారం రాత్రి శ్రీలత భర్త శ్రీనివాస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

విజేతలకు అభినందన

నారాయణపేట రూరల్: అబాకస్‌లో ప్రపంచ రికార్డు నెలకొల్పిన పేట విద్యార్థులను గురువారం బీజేపీ నాయకులు అభినందించారు. చరణ్, వైభవీ, ప్రణవ్‌లతో ఈ సందర్భంగా మాట్లాడారు. శాలువాతో సన్మానించారు. శిక్షకురాలు రీతును ప్రశంసించారు. మరింత మందిని తయారు చేయాలని సూచించారు. నాగురావునామాజీ, రఘురామయ్యగౌడ్, దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.



మరికల్‌లో..



కోస్గిలో..

భక్తిశ్రద్ధలతో బక్రీద్



మక్తల్‌లో ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు

మక్తల్: పట్టణంలో బక్రీద్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ముస్లింలు ఈ సందర్భంగా ప్రత్యేకప్రార్థనలు చేశారు. శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిట్యాల, అనుగొండ, లింగంపల్లి, కర్ని, సంగంబండ, మంతన్‌గోడ్, గుడిగండ్ల, జక్లేర్ గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు.

మద్దూరు: మండల కేంద్రంతో పాటు భూనీడ్, నిడ్జింత, రెనివట్ల, నందిపాడ్, దోరేపల్లి, తదితర గ్రామాల్లోని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కుర్బానీ పంపిణీ చేశారు. మద్దూరులో ఆనవాయితీ ప్రకారం ఉపసర్పంచ్ యాదవరెడ్డి ఆకువక్క పంపిణీ చేసి శుభాంకాంక్షలు తెలిపారు. ఆయా మసీదుల ఇమాంలు, కమిటీ సభ్యులు అబ్దుల్ సలాం, అబ్దుల్ ఖయ్యూం, షేక్ అహ్మద్, చాంద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

కోస్గి: మండలంలోని ఆయా గ్రామాల ఈద్గాలలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఇమాంలు పండుగ విశిష్టత తెలిపారు. గుండుమాల్ మండల కేంద్రంలో ఎంపీపీ మధుకర్‌రావు పాల్గొన్నారు.

మాగనూర్: త్యాగం, సహనానికి ప్రతీక బక్రీద్ అని ముస్లిం మత పెద్దలు అన్నారు. మండలంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. జెడ్పీటీసీ వెంకటయ్య, ఎంపీపీ శ్యామలమ్మ, సింగిల్‌విండో చైర్మన్ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరికల్: మండలంలో నిర్వహించిన వేడుకల్లో అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలో నిర్వహించిన వేడుకల్లో సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు ఎల్కోటి నారాయణరెడ్డి, నాయకులు దుర్గం శ్రీనివాస్, గోవిందప్ప పాల్గొన్నారు.

ధన్వాడ: బక్రీద్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలు, ర్యాలీ చేపట్టారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

దామరగిద్ద: మండలంలోని అన్ని గ్రామాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండీఖాజా, మునీర్, చాంద్‌పాషా, ఏఈఓ అనిఫ్, నబీ, ఖాజా, నజీర్‌హమ్మద్, హాజీ, మోహిన్, ముగులాలీ, పాల్గొన్నారు.

కృష్ణా: మండలంలోని అన్ని గ్రామాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ మండల నాయకుడు ఆనంద్‌గౌడ్ ముడుమాల్ గ్రామంలో ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.



మద్దూరులో ప్రత్యేక ప్రార్థనలు



మక్తల్‌లో..



ఊట్కూరులో..



ధన్వాడలో..



ముస్లింలకు శుభాకాంక్షలు చెబుతున్న కాంగ్రెస్ నాయకులు



దామరగిద్దలో..



మాగనూర్‌లో..

ఆలయాల్లో తొలి ఏకాదశి పూజలు



కోటకొండలో ప్రత్యేక అలంకరణలో పాండురంగా విఠోబా స్వామివారు



జిల్లా కేంద్రంలోని శక్తి పీఠంలో హోమం నిర్వహిస్తున్న పురోహితులు

నారాయణపేట టౌన్: తొలి ఏకాదశిని పురస్కరించుకుని గురువారం జిల్లా కేంద్రంలోని సరాఫ్‌బజార్‌లోని పాండురంగ స్వామి ఆలయంలో స్వామివారి ఆలయ అర్చకులు పంచామృతాభిషేకం, పుష్పాభిషేకం, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మహా మంగళహారతి చేపట్టి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు. అలాగే శక్తిపీఠం సంత మతమూల మహాసంస్థానంలో అధ్వర్యంలో మహాలక్ష్మి అమ్మవారికి, శ్రీ మహావిష్ణు భాగవానుల వారికి, లక్ష్మినారాయణ స్వామివారికి శక్తి పీఠం వ్యవస్థాపకులు శ్రీ శాంతనంద్‌పురోహిత్ స్వామి వేద మంత్రోచ్చరణ మధ్య పంచామృతాభిషేకం, సుగంధ ద్రవ్య, జలాభిషేకం, అలంకరణ పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు విభావసు పురోహిత్ సమక్షంలో శ్రీ గణపతి, శ్రీసూక్త, పురుష సూక్త సహిత హోమం కార్యక్రమం నిర్వహించి, పూర్ణహుతి, మహామంగళ హారతినిచ్చి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. పరిమాళపురంలో వెలిసిన శ్రీ అనంతశయన దేవాలయంలో తొలి ఏకాదశి సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీపాద్ కులకర్ణి వేద మంత్రోచ్చరణల మధ్య మహా అభిషేకం, పుష్పాభిషేకం, ఫల, జల, క్షీరాభిషేకం చేపట్టి విశేషంగా పూజలను నిర్వహించారు. బాలాజీ మందిర్, సత్యనారాయణ స్వామి ఆలయంలో భక్తులు, మహిళలు స్వామివారికి ప్రత్యేక పూజలు చేపట్టారు.

మరికల్: మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం ఘనంగా తొలి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపవాస దీక్షలు చేపట్టారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

నేత్రపర్వంగా వేంకటేశ్వరస్వామి ఊరేగింపు



జిల్లా కేంద్రంలో వెంకటేశ్వరస్వామి పల్లకీసేవ నిర్వహిస్తున్న భక్తులు

నారాయణపేట టౌన్: జిల్లా కేంద్రంలోని బహర్‌పేట తిరుమలగుట్టపై కొలువుదీరిన శ్రీ వేంకటేశ్వరస్వామి వారి 19వ జాతర ఉత్సవాలలో భాగంగా గురువారం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాలలో భాగంగా జల్దిబిందె ఊరేగింపు చేపట్టారు. వేంకటేశ్వరస్వామి మూల విరాట్ విగ్రహానికి మహా పంచామృతాభిషేకం, పుష్పాషేకం చేపట్టి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం నివేదన చేశారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు వెంకటేశ్వరస్వామి వారి పల్లకి సేవాను బహర్‌పేట నుంచి పట్టణ పుర వీధుల మీదుగా మేళతాళాల, మంగళవాయిద్యాలతో భజన సంకీర్తనలు ఆలపిస్తూ పల్లకీసేవలో చిన్నారులు కోలాటం ఆడుతూ పలువురిని ఆకట్టుకున్నారు. మహిళలకు మహా మంగళహారతులతో ఊరేగింపును భక్తిశ్రద్దలతో నేత్రపర్వంగా నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



జిల్లా కేంద్రంలో వేంకటేశ్వరస్వామి ఊరేగింపులో కోలాటం ఆడుతున్న చిన్నారులు

సరిహద్దు చెక్‌పోస్టులను పరిశీలించిన ఏఎస్పీ

నారాయణపేట రూరల్: బక్రీద్ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా మూడుచోట్ల కర్నాటక బార్డర్‌లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులను గురువారం ఏఎస్పీ నాగేంద్రుడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొద్ది సమయం పాటు అక్కడే ఉండి వాహనాల రాకపోకలను పరిశీలించారు. బక్రీద్ సందర్భంగా అక్రమంగా గోవులను తరలిస్తే వాహనాలను స్టేషన్‌కు తరలించాలన్నారు. రెండు రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలని, పశువైద్యాధికారి సర్టిఫికెట్ ఇచ్చినట్లు ఉంటే వాటిని మరోసారి ధ్రువీకరించుకోవాలన్నారు. గోవులను అక్రమంగా తరలించడం, వధించడం చట్టరీత్యా నేరమని, ప్రజలు సహకరించాలన్నారు.



సూచనలు చేస్తున్న ఏఎస్పీ నాగేంద్రుడు

ఎమ్మెల్యేపై ఒత్తిడి పెంచుదాం

నారాయణపేట రూరల్ : కోటకొండ ఏర్పాటు ఉద్యమాన్ని ఉధృతం చేసి ఎమ్మెల్యేపై ఒత్తిడి పెంచుదామని పీవైఎల్ రాష్ట్ర నాయకులు కాశీనాథ్ అన్నారు. మండలంలోని కోటకొండ గ్రామంలో నిర్వహిస్తున్న రిలేదీక్షలు గురువారానికి 51 వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా శాలివాహన (కుమ్మరి) సంఘం నాయకులు దీక్షలో కూర్చోగా వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. నాడు ఎన్టీఆర్ ప్రభుత్వంలోనే కోటకొండ మండలం అయ్యే అవకాశాలు ఉండగా, చైతన్యంలేక వెనకబడ్డారని, ప్రస్తుతం ఉద్యమాన్ని ఉధృతం చేసి సాధించుకుందామన్నారు. ఇటీవల జిల్లాలో కొత్తపల్లి, గుండుమాల్‌లను మండలాలుగా ప్రకటించడంతో పాటు రంగారెడ్డి, సిద్దిపేటల్లో రెండు కొత్త మండలాలు ఏర్పాటు చేసినా అన్ని అర్హతలు ఉన్న కోటకొండను విస్మరించడం రాజకీయ దురుద్దేశమేనని విమర్శించారు. చుట్టు పక్కల ఎన్నో గ్రామాలకు మధ్యబిందువుగా ఉందని, వెంటనే ఎమ్మెల్యే చొరవ తీసుకుని రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి కోటకొండను మండలంగా ప్రకటించేలా ఒత్తిడి తీసుకుని రావాలన్నారు. భవిష్యత్‌లో ఉద్యమానికి సిద్ధమన్నారు. నియోజకవర్గంలో మూడు కొత్త మండలాలు ఏర్పాటుకు అవకాశం ఉందన్నారు. సర్పంచ్ విజయలక్ష్మి, నాయకులు రాము, కెంచె శ్రీనివాస్, యాదగిరి, బలరాం, వెంకట్రాములు, నర్సింహులు, చెన్నప్ప, సౌజన్య, సలీంపాల్గొన్నారు.

గోమాతకు అంత్యక్రియలు

మరికల్: దత్తత్రేయస్వామికి చెందిన గోవు గురువారం అనారోగ్యంతో మృతి చెందడంతో భజనలు చేస్తూ ట్రాక్టర్‌పై ఊరేగింపుగా తీసుకువెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు. మరికల్‌లోని ఆలయ ఆవరణలో పదేళ్ల నుంచి ఉన్న గోవుకు భక్తులు నిత్యం పూజలు చేశారు. వయసు పెరిగిన గోవు అనారోగ్యంతో మృతిచెందిందని స్థానికులు తెలిపారు. కార్యక్రమంలో చైతన్య, ఎల్లప్ప, యాదయ్య, వెంకటేష్, లక్ష్మయ్య, మల్లయ్య, రాములు, చంద్రప్ప, బీమప్ప, గోవర్ధన్‌లు పాల్గొన్నారు.

ఆలయ భూఆక్రమణపై విచారణ చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

కోస్గి: పట్టణంలోని వేణుగోపాలస్వామి ఆలయానికి సంబంధించి రూ.కోట్ల విలువైన భూముల ఆక్రమణపై సమగ్ర విచారణ చేయాలని యాదవ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం సమావేశం ఏర్పాటుచేశారు. నాయకులు మాట్లాడుతూ అధికార పార్టీకి చెందిన కొందరు వరికీ సమాచారం ఇవ్వకుండా ఆలయ కమిటీని ఎన్నుకోవడం, ఎమ్మెల్యే సైతం ఎన్నుకున్న కమిటీని ఎండోమెంట్ అధికారులు, కలెక్టర్‌కు ఆమోదించేందుకు సిఫారస్ చేయడంలో ఉన్న ఆంతర్యం ప్రజలు గమనిస్తున్నారన్నారు. మున్సిపాలిటీ వారు ఆలయ భూమిలోనే పశువుల సంతను నిర్వహిస్తుండగా కొందరు అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. ఆలయంలో ధూపదీప నైవేద్యాలను పట్టించుకోకుండా కోట్లాది విలువైన ఆలయ భూములపై కన్నేశారని, ఈ విషయంలో యాదవులు సంఘటితమై పోరా టం చేస్తామన్నారు. జిల్లా గౌరవ అధ్యక్షుడు పీరంపల్లి శ్రీనివాస్, బీసీ సంఘం తాలూకా అధ్యక్షుడు బస్వరాజ్, నాయకులు పాల్గొన్నారు.

బీజేపీతోనే సమగ్ర అభివృద్ధి



మాట్లాడుతున్న విస్తారక్ విక్రం దినేష్ ఆచార్య

కోస్గి: కేంద్రంలో బీజేపీ మరోమారు అధికారంలోకి రావడం ఖాయమని, రాష్ట్రంలో సైతం ప్రజలు ఆశీర్వదించి పట్టం కట్టాలని విస్తారక్ విక్రం దినేష్ ఆచార్య సూచించారు. పార్టీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు చేపట్టిన 'సబ్‌సే బూత్ ఆప్‌నే మజబూత్ బూత్ కార్యక్రమంలో భాగంగా మండల స్వల్పకాలిక విస్తారక్‌గా నియమించిన ఆయన గురువారం కోస్గిలో పార్టీ ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రతి నాయకుడు, కార్యకర్త పార్టీ ఆదేశాలను పాటిస్తూ గ్రామగ్రామాన ప్రచారం చేయాలన్నారు. బీజేపీతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమన్నారు. పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కోటకొండ రాము, మండల అధ్యక్షుడు సీబీ వెంకటేష్, పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్, ఓబీసీ కో కన్వీనర్ నరేష్, బీజేవైఎం అధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్, పాల్గొన్నారు.

మాగనూర్: మండలంలోని పర్మన్‌దొడ్డికి చెందిన 25 మంది యువకులు బీజేపీ మండల అధ్యక్షుడు జయానంద్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. కొండయ్య ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. నాయకులు సోమ్‌శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సాయిచంద్‌కు ఘననివాళి



నివాళులు అర్పిస్తున్న పలు సంఘాల నాయకులు

నారాయణపేట రూరల్: గాయకుడు, గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ మృతికి జిల్లా వ్యాప్తంగా పలువురు నివాళి అర్పించారు. కోటకొండ బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు వేపూరిరాములు ఆధ్వర్యంలో సాయిచంద్ చిత్రపటానికి పూలమాల వేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. వెంకట్రాములుగౌడ్, నర్సిరెడ్డి, మల్లేష్, కుర్మేష్, సాయిరెడ్డి, రాములు, లక్ష్మయ్య, తిరుపతి, బాలప్ప పాల్గొన్నారు. సాయిచంద్ మరణం కళాకారులకు తీరనిలోటని ఎస్పీబాలు ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు, బాల కేంద్రం సూపరింటెండెంట్ మహిపాల్‌రెడ్డి అన్నారు. సాయిచంద్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. సంగనర్సింహులు, వసంత్, రామకృష్ణ పాల్గొన్నారు.

నారాయణపేట టౌన్: తెలంగాణ ఉద్యమ గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ అకాల మరణం చెందడంతో గురువారం పట్టణంలోని బీఆర్‌ఎస్ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సాయచంద్ చిత్రపటానికి నివాళులర్పించారు. గందె చంద్రకాంత్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు విజయ్‌సాగర్, చెన్నారెడ్డి, నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా వైఎస్సార్‌టీపీ ఆధ్వర్యంలో ఘనంగా నాయకులు నివాళి అర్పించారు. సాయిచంద్ మృతి తీరని లోటని పార్టీ జిల్లా అధ్యక్షుడు కృష్ణ మడివాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



దామరగిద్దలో ..



జిల్లా కేంద్రంలో నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

మక్తల్: సాయిచంద్‌కు కొత్తగార్లపల్లిలో కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకుడు గవినోల్ల నర్సింహరెడ్డి పాల్గొన్నారు.

మరికల్: సాయిచంద్‌కు గురువారం మరికల్ చౌరస్తాలో బీఆర్‌ఎస్ నాయకులు ఘనంగా నివాళి అర్పించారు. ఎమ్మార్పీస్ నాయకులు ఆయన సేవలు మరువలేనివన్నారు. నాయకులు రవి, కృష్ణారెడ్డి, తిరుపతయ్య, గోవర్దన్, శేఖర్, రామస్వామి, రాజేష, శివ, లక్ష్మయ్య, హన్మిరెడ్డి, సురెందర్‌రెడ్డి, బాలకిష్ట, శ్రీను, కమల్ పాల్గొన్నారు.

మద్దూరు: పాతబస్టాండ్ చౌరస్తాలో సాయిచంద్‌కు నివాళి అర్పించారు. బీఆర్‌ఎస్, దళిత సంఘాల నాయకులు శివకుమార్, విఠల్, రాములు, డేవిడ్, కృష్ణ, మొగులప్ప, వెంకటయ్య, దాసు, రామచారీ, చెన్నయ్య, పాల్గొన్నారు.



కొత్తగార్లపల్లిలో కొవ్వొత్తులతో నివాళి

కన్నీరుపెట్టిన ఎమ్మెల్యే చిట్టెం..

మక్తల్: తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ మృతి వార్త తెలియడంతో గురువారం ఉదయం చిట్టెం రాంమోహన్‌రెడ్డి దంపతులు హైదరాబాద్ చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. సాయిచంద్‌కు తనతో మంచి స్నేహం ఉందని చెప్పారు. మృత దేహాన్ని చూసి కన్నీరుపెట్టుకున్నారు.





మరికల్‌లో..



మద్దూర్‌లో..